# నవభూమి హైదరాబాద్

09 ఫిబ్రవరి,2025 ఆదివారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in


# మీ నిరాహారదీక్షకు ఇదేనా ఫలితం

- ఆనాడు మల్లన్నసాగర్ నిర్వాసితుల పక్షాన మీరు చేసింది రాజకీయమేనా?
- నిర్వాసితుల కోసం మా ప్రభుత్వంలో 90 శాతం పనులను పూర్తిచేశాం
- మిగతా 10శాతం పనులతో పాటు అక్కడక్కడ మిస్సయినవారికి, కోర్టు తీర్పు ద్వారా పరిహారం రావాల్సిన వారికి వెంటనే చెల్లించండి
- మీ నిర్ణయం కోసం మల్లన్నసాగర్ నిర్వాసితులు ఏడాది కాలంగా ఎదురుచూస్తున్నారు
- మల్లన్నసాగర్ నిర్వాసితుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, నవభూమి ప్రతినిధి-** సిద్దిపేట జిల్లాలో నిర్మించిన శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్వాసితులకు అండగా ఉంటానని ఆనాడు మీరు ఏటిగడ్డ కిష్టాపూర్‌లో నిరాహారదీక్ష చేపట్టారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉన్నందున ఆ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాల్సిన బా?ధ్యత మీపై ఉందని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 90 శాతం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాస కాలనీల నిర్మాణం, ఇంటి స్థలాలు, మౌళిక సౌకర్యాలను కల్పించడం జరిగింది. మిగిలిన 10శాతం సమస్యలు గత ఏడాది కాలంగా పెండింగ్ లోనే ఉన్నాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ వ్రాసారు.. నిరాహారదీక్ష చేసిన మీరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నిర్వాసితులు మీపైనే ఆశలు పెట్టుకున్నారని పెండింగ్ సమస్యల పరిష్కారంతోపాటుగా మరింత మెరుగైన సౌకర్యాలు, మెరుగైన పరిహారాన్ని అందిస్తారని ఎదురుచూస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.. నిర్వాసితుల తరపున వారి సమస్యలను మీ దృష్టికి తెస్తున్ననన్నారు.. మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 2013 భూసేకరణ చట్టంతో నిర్వాసితులకు 121 గజాల ఇంటి స్థలం, ఒక లక్షా 25వేల రూపాయలు మాత్రమే అందించాలనే నిబంధన ఉంది. లక్షలాది మంది రైతుల కోసం త్యాగాలు చేసిన నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇవ్వడానికి గౌరవ కేసీఆర్ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని, దేశ చరిత్రలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వము అమలు చేయని విధంగా మెరుగైన ప్యాకేజీని మల్లన్నసాగర్ నిర్వాసితుల కోసం నాడు ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ గారు అమల్లోకి తెచ్చారని చెప్పారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ప్రతీ నిర్వాసితుడికి గజ్వేల్ పట్టణ సమీపంలోనే 250 గజాల ఇంటిస్థలం, ఇంటి నిర్మాణానికి 5.04 లక్షల రూపాయలు, 7.50లక్షల పరిహారం అందజేశామన్నారు. 18ఏళ్ల వయసు నిండిన ప్రతీ ఒక్కరికి 5లక్షల రూపాయల పరిహారం, 250గజాల ఇంటి స్థలం కేటాయించడం జరిగిందని వీటితోపాటు పాత ఇండ్ల నిర్మాణ స్ట్రక్చర్‌కు కూడా సరైన లెక్క కట్టించి పరిహారం ఇచ్చాము. ప్యాకేజీతోపాటు నిర్వాసితులకు వారి గ్రామాల పేరిట ఆర్అండ్ఆర్ కాలనీలను నిర్మించి బిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగేవరకు దాదాపుగా అన్ని వసతులను దశలవారీగా సమకూర్చడం జరిగింది. ఇందుకోసం 1260 కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిర్వాసితులకు అత్యంత ప్రాధాన్యతను కల్పించాము. ఈ నిధులతో 90శాతం పనులను చకచకా పూర్తిచేయడం జరిగింది. మిగితా 10శాతం పనులతో పాటు కోర్టు కేసుల్లో తీర్పు వచ్చినవారికి, అక్కడక్కడ ప్యాకేజీ మిస్సయినవారికి పరిహారం అందించాల్సి ఉంది. ప్రభుత్వం మారిన క్రమంలో ఆ మిగితా పనులను పూర్తి చేయలేకపోయాం. ముంపు గ్రామాలకు చెందిన వితంతువులను కూడా



కుటుంబంగా పరిగణించి వారికి ప్యాకేజీ ఇవ్వాలని ఇటీవల గౌరవ హైకోర్టు తీర్పు వెల్లడించింది. వెంటనే వితంతువులకు పరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. లక్షలాది ఎకరాలకు సాగునీటితోపాటు హైదరాబాద్ సహ అనేక ప్రాంతాలకు తాగునీటి కష్టాలను తీరుస్తున్న మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణం వెనుక నిర్వాసితుల త్యాగాలు ఉన్నాయి. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రిజర్వాయర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారు. హైదారాబాద్ తాగునీటి అవసరాలతో పాటు మూసి నదిలో గోదావరి జలాలను తరలించడానికి మీరు మల్లన్నసాగర్ పై ఆధారపడ్డారు. ఇక్కడి నుంచే 20 టిఎంసిల నీటిని హైద్రాబాద్ తరలించేందుకు టెండర్ల ప్రక్రియ కూడా చేపడుతున్నట్లు తెలుస్తున్నది. ఒక్క విషయం మీరు అర్థం చేసుకోవాలి. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని.. కాళేశ్వరంతో ప్రయోజనం లేదని మీరు స్వయంగా విమర్శలు చేశారు. మరి కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉన్న మల్లన్న సాగర్ రిజర్వాయర్ నీళ్ళ కోసం ఎందుకు తాపత్రయపడుతున్నారు. ఆనాడు మీరు నిరాహారదీక్ష చేపట్టిన సమయంలో మా ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈరోజు నేను కూడా మిమ్మల్ని ప్రశ్నిస్తున్నా. నాడు మేము తక్కువ పరిహారం ఇచ్చామని మీరు ఆరోపణలు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో ఎక్కువ పరిహారం ఇచ్చి నిర్వాసితుల దగ్గర మీ మాట నిలబెట్టుకోవాలి . నిరాహారదీక్ష పేరిట ఆనాడు మీరు చేసింది రాజకీయమా.. న్యాయ పోరాటమా.. అనేది మీ నిర్ణయాన్ని బట్టి తేలిపోతుంది. ప్రతిపక్షంలో మాట్లాడిన మాటలను అధికారంలోకి రాగానే విస్మరించినట్లు అవుతుందన్నారు.. కావున మల్లన్న సాగర్ ను పూర్తిగా సద్వినియోగం చేసుకున్న మీరు.. ఆ మల్లన్నసాగర్ నిర్వాసితుల పరిస్థితిని మానవతాధృకృథంతో అర్థం చేసుకొని ఒక ముఖ్యమంత్రిగా వారిని ఆదుకోవాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు

# ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014పై కేంద్రమంత్రితో చర్చించిన డిప్యూటీ సీఎం

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, నవభూమి ప్రతినిధి-** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని



విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ తగ్గదా?

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ నగరం రోడ్లపై ట్రాఫిక్ పెరిగిపోతోంది. ఏ చౌరస్తా చూసినా వాహనాలతో కిక్కిరిసిపోతోంది. అయితే కొంతమంది వాహన చోదకులు చేస్తున్న తప్పుల వల్ల తోటి వాహనదారులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇలాంటి వారిపై పోలీసులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నా వారిలో మాత్రం మార్పు కనిపించడం లేదు. ముఖ్యంగా పశ్చిమ మండలం పరిధిలోని బంజారాహిల్స్,జూబ్లీహిల్స్, పంజాగుట్ట, సంజీవరెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో విశాలమైన రోడ్లు ఉన్నప్పటికీ ఆఫీసు సమయాల్లో ట్రాఫిక్ జామ్ తప్పడం లేదు. రోడ్లపై వాహనాల రద్దీ కారణంగా కొన్నిచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతుండగా, మరికొన్ని సమస్యలు వాహన చోదకులుట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల వస్తున్నాయని నమోదవుతున్న కేసుల సంఖ్యను బట్టి తెలుస్తోంది. సంక్రాంతి సమయంలో నగరంలో ట్రాఫిక్ చాలా తక్కువగా ఉంటుంది. అయితే, ఆ సమయంలో కూడా వాహన చోదకుల అతివేగం తోటి ప్రయాణికుల ప్రాణాల మీదకు తెస్తోంది. గత నెల ఓ వ్యక్తి పండగ స్వీట్లు కొనుగోలు చేసేందుకు సంజీవరెడ్డినగర్‌కు వెళ్లగా వెనుకాల నుంచి త్రిబుల్ రైడింగ్‌లో అతి వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి ఆ వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఇలాంటి ఘటనలు ట్రాఫిక్



పోలీసులను సైతం కలవర పెడుతున్నాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో వారంలో పలుమార్లు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వాహనాలు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్నింటిని పోలీసులు గుర్తించారు. యజమానులను ప్రశ్నించగా కేసులు పెట్టుకోండి మేము మారం అన్నట్టు సమాధానాలు ఇవ్వడంతో పోలీసులు ఆశ్చర్యపోయారు. ముఖ్యంగా కేబీఆర్ పార్కు చౌరస్తాలో అతి వేగంగా వెళ్తూ పట్టుబడ్డ వారే పదే పదే పోలీసులకు చిక్కిన వైనాలున్నాయి. ఇలాంటివారిలో మార్పు తీసుకురాకపోతే తోటి ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారే ప్రమాదం ఉందని పోలీసులు అబి,ప్రాయపడుతున్నారు. పదే పదే ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడే వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మార్పు తేచ్చే బాధ్యతను కూడా పోలీసులే తీసుకుంటున్నారు. ద్విచక్ర వాహనదారులు, కార్ల యజమానులు, ఆటో డ్రైవర్లకు వేర్వేరుగా పలుమార్లు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించారు.

# ఘనంగా విజయోత్సవ సంబరాలు చేసిన బిజెపి పార్టీ శ్రేణులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 8,నవభూమి, ప్రతినిధి–** భారతీయ జనతా పార్టీ కొడకండ్ల మండల శాఖ అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో బిజెపి విజయోత్సవ సందర్భంగా బాణసంచా కాల్చి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న మాట్లాడుతూ చీపురుని చీకొట్టారు చేతిని చిదిమేశారు కమలాన్ని వికసింప చేశారని అన్నారు. ఢిల్లీ అయినా గల్లి అయినా మోడీ తో మేము అని ఢిల్లీ ప్రజలు కోరుకున్నారు. ఇంత గొప్ప విజయం అందించినటువంటి ఢిల్లీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ విజయనకేతనం ఎగిరేస్తుందని ఆశ భావంవ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాయరపు కన్నయ్య, ముంజాల శ్రీనివాస్ ,జిల్లా నాయకులు ధరావత్ శ్రీనివాస్ నాయక్, మేటి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దామర ఆంజనేయులు ,మండల నాయకులు ఉప్పల మహేష్, బెల్లంకొండ ఉపేందర్, రాపోలు ఉమేష్, బోయిని రామకృష్ణ, మైసరావు, సురేష్ గౌడ్, సతీష్, మగ్రూమ్ ఉపేందర్ రాజు , కమలాకర్,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# శివనామస్మరణతో,శంభో స్మరణతో బాధలు తొలగుతాయి : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 8:(నవభూమి ప్రతినిధి)** రాజీవ్ గాంధీ నగర్ నల్లగుట్ట పైన వెలచివున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం 24వ ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పూజ మహోత్సవం పోస్టర్‌ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతీ ఏడు లాగానే ఈ ఏడాది కూడా శివ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రతి సంవత్సరం వేలాదిమంది భక్తులు ఈ ఈ మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించుకుంటారని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దుదిమెట్ల సోమేష్ యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవరెడ్డి,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయరామరెడ్డి, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్,నాయకులు ముకుందం,పిట్ల మల్లేష్,ఇమ్రాన్ బేగ్, నారాయణ,బద్రి,నాగభూషణం,అసిఫ్,జునైద్ మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ నాయకులు–సభ్యులు, శివ స్వాములు, భక్తులు, పాల్గొన్నారు

# అంకుషాపూర్ గ్రామంలో చిరుతల రామాయణం ప్రదర్శన

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 08 (నవభూమి):** భీమారం మండలం కేంద్రంలోని అంకుషాపూర్ గ్రామంలో చిరుతల రామాయణ ప్రదర్శన 5 రోజులపాటు కొనసాగింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న నేటి కాలంలోఅలనాటి చిరుతల రామాయణ ప్రదర్శన అందరినీ అలరించింది

# వివేకానందనగర్‌లో ప్యూర్ ఓ నేచురల్ 50వ స్టోర్ ప్రారంభం





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 08, (నవభూమి ప్రతినిధి) :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్యూర్ ఓ నేచురల్ 50 వ స్టోర్ ను శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్యూర్ ఓ నేచురల్ 50 వ స్టోర్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు స్టోర్ ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. స్వచ్ఛమైన, నాణ్యమైన, రుచికరమైన పండ్లు, కూరగాయలను వినియోగదారులకు అందివ్వడం ప్యూర్ ఓ నేచురల్ ప్రత్యేకత అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీనివాస్, సాంబయ్య, చంద్రమోహన్ సాగర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి సీఏస్‌కు వినతిపత్రం





**హైదరాబాద్, ఫిబ్రవరి 8, నవభూమి ప్రతినిధి–** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్,మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో సమావేశమయ్యారు ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే అశాస్త్రీయంగా,కాకి లెక్కలతో తప్పులతడకగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్ లు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలి రోజుల్లో ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52% ఉంటే,ఈ ప్రభుత్వం వెల్లడించిన నివేదికలో 46 శాతంగా చూపడం పట్ల తమ జాతి ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.ఈ తప్పువతడకలను సరిదిద్దేందుకు గాను వెంటనే రీ సర్వే జరిపించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పిస్తూ చట్టం తీసుకువచ్చాకే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారికి శనివారం సాయంత్రం వారు వినతిపత్రం సమర్పించారు.ఆ తర్వాత సచివాలయం మీడియా పాయింట్ వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ,ఈ ప్రభుత్వం నిండు శాసనసభ సాక్షిగా వెల్లడించిన కులగణన నివేదిక బీసీ అవమానపర్చే,అణగదొక్కే కుట్రగా కనిపిస్తున్నదని ఆందోళన చెందారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తున్నదన్నారు.మనదేశంలో జనాభా పెరుగుతుందే తప్ప తగ్గడమనేది జరుగదన్నారు.పార్లమెంట్ లో ప్రతి రోజు రాజ్యాంగం ప్రతిని చేతబట్టుకుని కాంగ్రెస్ అధినాయకుడు రాహూల్ గాంధీకి తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియదా?అని ఎంపీ రవిచంద్ర ప్రశ్నించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బీసీలకు సముచిత గౌరవం దక్కిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఎంపీ వద్దిరాజు వివరించారు.బీసీల పట్ల తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాన్ని బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులం ప్రధాని నరేంద్రమోడీని కలిసి వివరిస్తామని, సమన్యాయం కోసం పార్లమెంటులో బలమైన గళాన్ని వినిపిస్తామని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల మాట్లాడుతూ,గద్దెపై కూర్చుని తమ గూడు కూల్చుతమంటే ఊర్కోబోమని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేషజాలకు పోకుండా,మొండితనాన్ని విడనాడి వెంటనే రీ సర్వేకు ఆదేశాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.డెడికేషన్ డే ప్రకటించి సర్వే జరిపించాలని,వివరాలను బహిరంగపర్చి 3 రోజుల ఎటువంటి అభ్యంతరాలు లేనిపక్షంలో తుది నివేదిక రూపొందించాలని కమలాకర్ ప్రభుత్వానికి సలహానిచ్చారు.విలేకరుల సమావేశంలో మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ, జనాభాలో మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందేనని స్పష్టం చేశారు.రాష్ట్ర జనాభాలో బీసీలు 53% ఉంటే,అది కేవలం 46% అంటూ తప్పుడు లెక్కలు చూపి ప్రభుత్వం తమ గొంతు కోసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తమ న్యాయమైన హక్కుల సాధనకు, వాటా దక్కించుకునేందుకు బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,తమ బీసీ జాతి జనాభాను తక్కువగా చూపి అవమానిస్తే, అణగదొక్కాలని చూస్తే సహించబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తమిళనాడు తరహాలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 42% రిజర్వేషన్స్ అమలుపర్చాలని,వాటికి చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయాలని గౌడ్ డిమాండ్ చేశారు.ఎంపీ రవిచంద్ర శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ లతో పాటు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, బీఆర్ఎస్ ప్రముఖులు డాక్టర్ ఆంజనేయ గౌడ్,ఉపేంద్రాచారి,కోతి కిశోర్ గౌడ్ తదితరులు సీఏస్ శాంతకుమారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా

## సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తీకి చెందిన వై.రమేష్ మరియు సూరారం కాలని ఎన్టీఆర్ నగర్ కు చెందిన డి.సునంద ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌నిఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సదరుకుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.1.75 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, 126 డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, 130 డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, వార్డు సభ్యురాలు ఇంద్రా రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# ఢిల్లీని కైవసం చేసుకున్న కమలం

## మోడీ అభివృద్ధిని చూసి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు

### అనురాధ బీబీనగర్ ఓబీసీ మోర్చా

### రంగారెడ్డి జిల్లా అర్బన్ సోషల్ మీడియా కన్వీనర్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరిగిన ఢిల్లీ ఎన్నికలలో బిజెపి విజయ డంకా మోగించింది ,అనురాధ బీబీనగర్ మాట్లాడుతూ, 1993 వరకు అధికారాన్ని పొందింది .27 సంవత్సరాల తర్వాత విజయాన్ని,, సాధించింది కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కమలమే. ఢిల్లీలో 45 స్థానాల్లో బిజెపి ,ఆమ్ ఆద్మీ 22 స్థానాలకే పరిమితం ఉచిత సంక్షేమ ఫలాలను స్వీకరించకుండా బిజెపిని గెలిపించడం హస్తిన ప్రజల అదృష్టం ఆస్తినలో పొల్యూషన్ యమునా నది కలుషితం, ట్రాఫిక్ సమస్యలు వాటర్ డ్రైనేజీ సమస్యలు క్రైమ్ రేట్ ఎక్కువ అయింది వీటి నుండి విముక్తి పొందుతారు బిజెపి గవర్నమెంట్ లో అక్కడి పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారు బిజెపి ఇస్తున్న పథకాలను పొందగలుగుతారు ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీని ఆకర్షిస్తున్నారు దానిలో భాగంగానే ఢిల్లీ ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని కోరుకున్నారు అని తెలియజేశారు

# పార్టీ విప్‌గా ఎమ్మెల్యే వివేకానందకి నియమితులైన సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి8: (నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పేట బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారిని ఇటీవల పార్టీ విప్పుగా నియమితులైన సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, నాయకులు, అభిమానులు, ఆయనను కలుసుకుని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వివిధ కాలనీలు బస్తీలు నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కి విన్నవించుకోగా ఆయన తక్షణమే సంబంధిత అధికారులకు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు సంక్షేమ సంఘం నాయకులు అభిమానులు తమ ఇంట్లో జరుపుకునే శుభకార్యాలకు ఇతర ప్రత్యేక కార్యక్రమాలకు రావాల్సిందిగా ఎమ్మెల్యే గకి ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ ప్రజల సేవలో నిరంతరం ఉంటానని వారికి తెలిపారు. ఈ



కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను కలిసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**హైదరాబాద్, ఫిబ్రవరి 8, నవభూమి ప్రతినిధి-** శనివారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె నివాసగృహం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి రాష్ట్రానికి కేంద్రము నుంచి వివిధ అంశాల్లో రావలసిన ఆర్థిక వనరులకు సంబంధించి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ అంశాలకు సంబంధించి రాసిన లేఖలను సైతం ఆమెకు అందజేశారు.

1. వివిధ కార్పొరేషన్‌లు ఎస్ పి విల ఋణ పునర్వ్యవస్థీకరణ ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.
2. తెలంగాణ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 తిరిగి చెల్లింపును వేగవంతం చేయాలని కోరారు.
3. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద, విభాగం 94(2) ప్రకారం, తెలంగాణకు రావలసిన వెనుకబాటుగా ఉన్న జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరారు.
4. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రంగా ప్రయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు
5. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.
6. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశం పైన చర్చించారు.
7. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద నిధుల బదిలీ కోరుతూ విజ్ఞప్తి చేశారు
8. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు

# బల్క్ సప్లైలో మై హోం ఇండస్ట్రీస్ మరో ముందడుగు..

# అందుబాటులోకి భారీ ట్రక్కులు, ట్రైలర్స్

- వాహనాలను ప్రారంభించిన సంస్థ సీనియర్ ప్రెసిడెంట్ - మార్కెటింగ్ కె. విజయ్ వర్ధన్ రావు
- సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు ప్లాంట్‌లో జరిగిన కార్యక్రమం



**మేళ్లచెరువు, ఫిబ్రవరి 08, ( నవభూమి):** బల్క్ సప్లైలో మై హోం ఇండస్ట్రీస్ మరో ముందడుగు వేసింది. ఇందుకు ఉపయోగపడే భారీ ట్రక్కులు, ట్రైలర్స్ ను అందుబాటులోకి తెచ్చింది. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు శ్రీనగర్‌లోని కంపెనీ కొత్త ప్లాంట్ లో వీటిని ప్రారంభించారు. సంస్థ సీనియర్ ప్రెసిడెంట్ - మార్కెటింగ్ కె. విజయ్ వర్ధన్ రావు ఈ వాహనాలను ఫ్లాగ్ ఆఫ్ చేశారు. 30 ఎం.టి కెపాసిటీ కలిగిన వంద 14 వీల్స్ ట్రక్కులు, బల్క్ 35 ఎం.టి సామర్థ్యమున్న వంద 16 వీల్స్ ట్రక్కులు అందులో ఉన్నాయి. అలాగే బల్క్ 41 ఎం.టి కెపాసిటీ కలిగిన 50 ట్రైలర్స్ ను కూడా ప్రారంభించారు.మై హోం ఇండస్ట్రీస్ అందించే సేవలను మరింత మెరుగుపర్చేందుకు.. మార్కెట్ లో ఈ సంస్థ స్థానం బలోపేతమయ్యేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. వినియోగదారులకు వేగంగా, సమయానుకూలంగా సప్లై చేయడంలో కీలకంగా మారనున్నాయి. మన దేశంలో లాజిస్టిక్ విభాగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో.. మౌలిక సదుపాయల కల్పనలో మై హోం ఇండస్ట్రీస్ తీసుకున్న ఈ చొరవ కీలకంగా మారనుంది. ఇక, దీని మాతృ సంస్థ మై హోం గ్రూప్ హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పని చేస్తోంది. సిమెంట్, రియల్ ఎస్టేట్, కన్ స్ట్రక్షన్, పవర్, మీడియా ఎడ్యుకేషన్ సెక్టార్లలో తనదైన ముద్ర వేసుకుంది. మూడు దశాబ్దాలకు పైగా అమూల్యమైన సేవలను అందిస్తూ ప్రజల నమ్మకాన్ని చూరగొంది. ఈ గ్రూప్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. జాతీయ స్థాయిలో వివిధ విభాగాలు, ప్రాంతాల్లో మై హోం గ్రూప్ నకు కస్టమర్లు ఉన్నారు. ఉత్పత్తులు, సేవల్లో నాణ్యతతో పాటు వ్యాపార ప్రమాణాలను పాటించడంలో కచ్చితత్వం ఉండటం వల్ల మై హోం గ్రూప్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. విజనరీ, ఫిలాంత్రపిస్ట్ అయిన డాక్టర్ రామేశ్వర్ రావు జూపల్లి.. ఈ సంస్థ వ్యవస్థాపకులు..! ఆయన దిశా నిర్దేశంలో సంస్థ ముందుకు దూసుకెళ్తోంది. ఇక, మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు జె. రంజిత్ రావు మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. ఆయన నేతృత్వంలో సంస్థ శర వేగంగా అభివృద్ధి చెందుతోంది

# ఎస్సీలకు అన్యాయం జరిగిన రోజు

# సామాజిక న్యాయ దినం ఎలా అవుతుంది

- ముఖ్యమంత్రిని ప్రశ్నించిన మాల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, నవభూమి ప్రతినిధి-** ఫిబ్రవరి 4న ఆగ మేఘాల మీద అసెంబ్లీలో ఎస్సీలను ఏ,బి,సి గ్రూపులుగా విభజిస్తున్నామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను తాము ఖండిస్తున్నామని మాల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల సంఘాల జేఏసీ నేతలు మాట్లాడుతూ ఎస్సీలకు నష్టం జరిగిన రోజును రేవంత్ రెడ్డి సామాజిక న్యాయ దినం అని ఎలా అభివర్ణిస్తారని ప్రశ్నించారు. గతంలో ఏర్పాటుచేసిన రామచంద్ర రాజు కమిషన్, జస్టిస్ ఉష మెహర్ కమిషన్ జాతీయ ఎస్సీ కమిషన్ ను సంప్రదించకుండా ఇచ్చిన నివేదికలను సుప్రీంకోర్టు కొట్టి వేసింది అని రాష్ట్ర ముఖ్యమంత్రి గుర్తించుకోవాలని అన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ను సంప్రదించకుండా ఇచ్చిన నివేదికల ఆధారంగా వర్గీకరణ జరగదు అని సుప్రీంకోర్టు స్పష్టంగా తెలిపిన విషయాన్ని మర్చిపోయి రాష్ట్ర ప్రభుత్వం వేసిన షమీం అత్తర్ నివేదిక ఆధారంగా అందులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2011 వ సంవత్సరం చేసిన క్యాస్ట్ సెన్సెస్ ఆధారంగా ఎలా మీరు ఎస్సీలను విభజిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేయవచ్చు అన్న తీర్పులో సుప్రీంకోర్టు ఎస్సీల వెనుకబాటుతనం సామాజిక వెనుకబాటుతనం శాస్త్రీయంగా బద్ధంగా గుర్తించిన పిదప మాత్రమే ఎస్సీ వర్గీకరణ ను చేసుకోవచ్చని స్పష్టంగా తెలిపింది. ఇవన్నీ మర్చిపోయి రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ ఎస్సీ వర్గీకరణ పై న్యాయబద్ధంగా తాము పోరాటం చేస్తామని తెలిపారు

## అమృతాలయం దేవాలయం వల్ల చింతల్ పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుంది: ఎమ్మెల్యే వివేక్






**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి :8( నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే వివేకానంద చింతల్లోని అమృతాలయం దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ, అమృతాలయం దేవాలయం ప్రాంతం యొక్క ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని, ఈ వార్షికోత్సవం ద్వారా ప్రజలలో ఐక్యత భక్తి భావాన్ని పెంపొందిస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటేశ్వరరావు, మీసాల నరసింహ,బాపు యాదగిరి, సంజీవరెడ్డి, ఆంజనేయులు చారి, కిషోర్ చారి, బొడ్డు రవి, బాలయ్య, వనం శ్రీనివాస్, అజయ్,శ్రీనాథ్, వెంకటేష్, స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి ఊరేగింపు





**కూకట్ పల్లి, ఫిబ్రవరి 8, నవభూమి ప్రతినిధి:** కూకట్పల్లి బాలాజీ నగర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నూతన ఆలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని బాలాజీ నగర్ లో అమ్మవారి విగ్రహాన్ని ఘనంగా ఊరేగించారు. కూకట్పల్లి ఆర్యవైశ్య సంఘ చైర్మన్ మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు టీం సభ్యులు ఆర్యవైశ్యుల సంఘ సభ్యులకు కూకట్పల్లి రామాలయం వద్ద స్వాగత వేదికను ఏర్పాటు చేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మూర్చ నాయకులు చెదుర్పల్లి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ బీజేపీ అధ్యక్షులు అనంత నాగరాజు, నర్సింగ్ (మాజీ), డివిజన్ నాయకులు కృష్ణప్రియ, విశాల్, ఆనంద్, విశాల్ కుమార్ లు పాల్గొన్నారు.

## నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్యఅతిథులుగా

# ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్, టైటిల్ విజేత ఎవరు?

■ **ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!**

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, నవభూమి ప్రతినిధి-** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. ఆరంభం నుంచి మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు పాపులర్ షో సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ఉత్కంఠగా సాగిన సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే, ఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో!

ఈ సీజన్కి ప్రముఖ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్లో ఎంపికైన గాయనీగాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ మూడు జట్లుగా పోటీపడ్డారు. ఈ జట్లకు ప్రముఖ గాయకులు రేవంత్, రమ్య బెహర, అనుదీప్ దేవ్ మెంటర్లుగా వ్యవహరించారు. మెంటర్స్ మార్గదర్శకత్వంలో సోలో, డ్యూయెట్, గ్రూప్ యాక్ట్స్ వంటి క్లిష్టమైన రౌండ్లను ఎదుర్కొని ఆరుగురు కంటెస్టెంట్స్ గ్రాండ్ ఫినాలేకు చేరుకున్నారు.




ఆరంభం నుంచీ అద్భుతమైన ప్రదర్శనలతో రాణిస్తున్న సాత్విక్, మేఘన, వైష్ణవి, మోహన్, అభిజ్ఞ, మానస ఫినాలేకు చేరుకుని టైటిల్ బరిలో నిలిచారు. ఈ ఆరుగురు సరిగమప 16-ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్ కోసం పోటీపడనున్నారు. ఉత్కంఠగా సాగనున్న ఈ గ్రాండ్ ఫినాలేకు తండేల్ చిత్ర బృందం నుంచి హీరో నాగచైతన్య, హీరోయిన్ సాయి పల్లవి, నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతేకాదు సీనియర్ నటి రాధ, హీరో విశ్వక్ సేన్ ఈ ఫినాలే ఎపిసోడ్కి హాజరై ఫైనలిస్టోట్ ఉత్సాహం నింపారు. ప్రముఖ గాయని మంగ్లీ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వగా, సీరియల్ నటులు నిసర్గ గౌడ, ప్రీతి శర్మ, అభినవ్, సంగీత, పృథ్వీ, సాయికిరణ్ హాజరై ఫైనలిస్టులకు తమ మద్దతు తెలిపారు.

రసవత్తరంగా సాగే ఈ గ్రాండ్ ఫినాలేలో ఫైనలిస్టులు పలు మ్యూజికల్ రౌండ్లలో పోటీపడి ప్రేక్షకులను అలరిస్తారు. ఈ గ్రాండ్ ఫినాలేలో గెలిచిన కంటెస్టెంట్ సరిగమప 16-ది నెక్స్ట్సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్తోపాటు పదిలక్షల నగదుని కూడా గెలుచుకోనున్నారు. హెూరాహెూరీగా సాగే ఈ సంగీత సమరంలో నిలిచి గెలిచేదెవరో తెలుసుకోవాలంటే తప్పకుండా చూడండి సరిగమప 16- ది నెక్స్ట్సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే మీ జీ తెలుగులో మాత్రమే!

## మూడుచింతలపల్లి దేవాలయ నూతన చైర్మన్గా

# వంగ శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం

■ **సభ్యులుగా జెర్రిపోతుల నరసింహులు, రాంపల్లి మహేశ్వరి, మేడిపల్లి బాలరాజ్, అర్చకులుగా త్రిగుల్ల సంతోష్ శర్మ**





**శామీర్పేట, ఫిబ్రవరి 09 (నవభూమి ప్రతినిధి) :** శ్రీ శివరాజ హరిహర దేవాలయ నూతన చైర్మన్ గా వంగ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులుగా జెర్రిపోతుల నరసింహులు, రాంపల్లి మహేశ్వరి, మేడిపల్లి బాలరాజ్, అర్చకులుగా త్రిగుల్ల సంతోష్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని శ్రీ శివరాజ హరిహర దేవాలయానికి నూతనంగా ఎన్నికైన చైర్మన్, కమిటీ సభ్యులను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్, గ్రామ పెద్దలు కామిడీ మధుసూదన్ రెడ్డి విచ్చేసి నూతన ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్ వంగ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు మాట్లాడుతూ... ఆలయ కమిటీ గ్రామ ప్రజలతో కలిసికట్టుగా పనిచేస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు అందరికీ ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట నర్సింహారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ నాగజ్యోతి, ఎంపీఓ మంగతాయారు, మాజీ సర్పంచ్ లు జాము రవి, దోసకాయల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి, నేమూరి విష్ణు గౌడ్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ లు వంగ వెంకట రమణారెడ్డి, అత్తివేలి మురళి గౌడ్, గ్రామ పెద్దలు బాల రాజేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వేణుగోపాలరావు, రాజేంద్రప్రసాద్ గౌడ్, నాయకులు సదాశివరెడ్డి, మహేందర్ రెడ్డి, గణేష్ శెట్టి, మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘము ఉపాధ్యక్షులు వెంకటగిరి ప్రసాద్, తూముకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిలి జైపాల్ రెడ్డి, నాయకులు వంగ భూపాల్ రెడ్డి, తుంకి వెంకటేష్, రాకల శ్రీకాంత్ గౌడ్, బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి, టేకుల హనుమంత్ రెడ్డి, పట్టా బాల నరసింహ, బసవ రెడ్డి, వెంకటరెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి, నాగేష్, చెక్కల నర్సింలు, శ్రీశైలం, సందీప్ రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, మేడిపల్లి లక్ష్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## డిల్లీలో బిజెపి విజయం షాపూర్నగర్లో బిజెపి నాయకులు సంబరాలు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 8:(నవభూమి ప్రతినిధి)** డిల్లీ లో. బిజెపి విజయం సాధించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ బిజెపి పార్టీ ఆఫీస్ వద్ద సంబరాలు చేసుకున్న లిబిజెపి నాయకులు మేడ్చల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి నందనం దివాకర్ బక్కా శంకర్ రెడ్డి 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి నియోజకవర్గ నాయకులు



# భారత రాజ్యాంగ్యాన్ని 6నుంచి పదో తరగతి విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో చేర్పించేందుకు కృషి చేస్తా:కెఎం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8:(నవభూమి ప్రతినిధి)** బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో పొందుపరిచేలా చూడాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం.ప్రతాప్‌ని కోరిన ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ అవిజె జేమ్స్,సిపిఐరాష్ట్రనాయకులు,మాజీ కౌన్సిలర్ యేసు రత్నం, ఆల్ ఇండియా ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ అమర్ బాబు, హెచ్ ఎ యల్. సత్తయ్య, జి జె రత్నం తదితరులు. ఈ సందర్భంగా ప్రతాప్ స్పందించి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వంతో చర్చించి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకాలలో పొందుపరచడానికి తన వంతు కృషి చేస్తానన్నారు

# మేడ్చల్ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మేడ్చల్ - ఫిబ్రవరి 8:(నవభూమి ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈనెల 26వ తేదీన శివరాత్రి పర్వదినం,తదనంతరం శ్రీ శ్రీ శ్రీ దాక్షాయణి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మేడ్చల్ జాతర సమీపిస్తున్న తరుణంలో ఈ రోజు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైల్వే అండర్ పాస్ కృష్ణ కన్సస్ట్రక్షన్ కాంట్రాక్టర్ వెంకన్న తో చర్చించి ఈ నెల 25వ తేది లోపు రైల్వే అండర్ పాస్ ప్రారంభించాల్సిందిగా తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ఉ.దండపురంసత్యనారాయణ,మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్,వేముల రంజిత్ రెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువకులు, పాల్గొన్నారు

# కూకట్‌పల్లిలో వడ్డేపల్లి ఆధ్వర్యంలో బిజెపి గెలుపు సంబరాలు

- కూకట్‌పల్లి బిజెపి కార్యాలయం వద్ద టపాసులు పేల్చిన బిజెపి నాయకులు, కార్యకర్తలు
- అవినీతి రాజకీయాలతో ఢిల్లీ ప్రజలను అరవింద్ కేజ్రీవాల్ మోసం చేశారు
- ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరించారు







**కూకట్ పల్లి, ఫిబ్రవరి 08, (నవభూమి ప్రతినిధి) :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం కూకట్పల్లి బిజెపి కార్యాలయం వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచ పేల్చి గెలుపు సంబరాలను చేసుకున్నారు. కూకట్ పల్లీ డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేసి, నాయకులు, కార్యకర్తలతో కలిసి టపసులు పేల్చి స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి 27 సంవత్సరాల తరువాత డిల్లి ఎన్నికలలో 48 సీట్లలను గెలిచిన సందర్భంగా కూకట్ పల్లి లో సంబరాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అవినీతి నిర్మూలనే ఎజెండాగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అరవింద్ కేజ్రీవాల్, అవినీతి రాజకీయాలతో ఢిల్లీ ప్రజలను మోసం చేసిందని వారు అన్నారు. ఆప్ పార్టీ, అవినీతి రాజకీయాలతో ఢిల్లీ ప్రజలను మోసం చేసి, పది సంవత్సరాలు అధికార దాహంతో అవినీతి సంపదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. లక్షల కోట్ల ప్రజల సొమ్మును దోచుకుని విలాసవంతమైన జీవనాన్ని గడుపుతూ, లిక్కర్ స్కాం, మత ఘర్షణలు, కాలుష్య నివారణకై చర్యలు సైతం చేపట్టలేదని విమర్శించారు. రోజుకో సమస్యతో ఆప్ నేతలు ఢిల్లీ ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. దీంతో ప్రజలు విసిగిపోయి భారతీయ జనతా పార్టీని ఆదరించారని అన్నారు. చెయ్యి గుర్తు పార్టీకి చేదు అనుభవాన్ని మిగిల్చి, చీపురు పార్టీని ఛీ కొట్టారన్నారు. ఢిల్లీ ప్రజలు ఈ సారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో మేము కూడా భాగస్వామ్యులమని, కమలానికి జై కొట్టి బిజెపిని పెద్దఎత్తున గెలిపించారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా ఢిల్లీ ప్రజలు సరైన తీర్పునిచ్చారన్నారు. దేశం నరేంద్ర మోడీ చేతుల్లో సుభిక్షంగా సురక్షితంగా ఉంటుందన్నారు. అక్కడి ప్రజలు భారతీయ జనత్గా పార్టీ నమ్మారని, అందుకే పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్, గురు ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు పిట్ల మనోహర్, ఆకుల రాము, నర్సింగ్, కృష్ణప్రియ, శ్రీనివాస్, పండుగ రేణుక, శ్రీలత, దుర్గాప్రసాద్ రావు, చంద్రప్రకాష్ రెడ్డి, వీరన్ కుమార్, సంతోష్ గుప్తా, విశాల్, ఫణి, బాల కుమార్, భరత్, వినయ్, అనిల్ యాదవ్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు పొందని బిసి కులాలు

- ఆవేదన వ్యక్తపరిచిన కటకం నర్సింగరావు
- మన ఆలోచన ఆధ్వర్యంలో గంగ పుత్ర సమ్మేళనం
- మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ రావ్ ఆధ్వర్యంలో నిర్వహణ
- సభ అధ్యక్షులు నరసింహ
- భీష్మునికి దీపారాధన చేసిన గంగపుత్రులు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** నర్సింగరావు మాట్లాడుతూ గంగపుత్ర సమ్మేళనం కు వచ్చిన బీసీ కులస్తులు ఇలాంటి వృత్తుల వారు ఉన్నారని వీరు బీసీలే అనేది వీరికి తెలియని పరిస్థితిలో ఉన్నారు కులవృత్తులను స్వీకరిస్తూ మేము వడ్డెర తోలుబొమ్మలం సిద్ధులం పూసలి అని చెప్పుకోవడమే కానీ మేము బీసీలమని ఈరోజు గుర్తెరిగాము అని మన ఆలోచన ద్వారా వ్యక్తపరిచారు నాకు ఇది ఎంతో ఆనందంగా ఉంది అని తెలియజేశారు 1934 సంవత్సరంలోనే గంగపుత్ర ఒక సంఘంగా ఏర్పాటు చేసుకున్నారు పూసలి వారు మాట్లాడినప్పుడు మేము పొద్దున లేచి గంప నెత్తిలో పెట్టుకొని పసుపు కుంకుమ గాజులు అమ్ముకొని జీవనాన్ని గడిపే వారిమి ఇక్కడికి వచ్చిన కుల సంఘాల వారు అందరూ వారి వారి వృత్తుల మీద మాట్లాడినప్పుడు వారి జీవన విధానం ఏమిటో వెల్లడించారు మేమంతా బీసీ లమే అని మన ఆలోచన ద్వారా తెలియజేయడమైనది ప్రభుత్వ పలాలను పొందే దిశగా మీరంతా ముందుకు రావాలని హితబోధ చేశాడు. భీష్మని అడుగు జాడలో నడుచుకుందాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం నరసింహ దొంత ఆనందం గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగిలి పెల్లి శంకర్ కైరం కొండ నర్సింగ్ ప్రధాన కార్యదర్శి మేజిక్ ఆనంద్ తుమ్మూరు కేశవ్ కాముని రాజశేఖర్ పూస శ్రీనివాస్ రాచకల్ల దీపక్ కుమార్ రచ్చ ఎల్లయ్య గంగపుత్ర కుల మేధావు లు విద్యావేత్తలు బీసీ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

# 10 లక్షల ఎంపీ నిధులతో నాగారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

- ఎంపీ సహకారంతో మండలానికి అధిక నిధులు
  - జిల్లా దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు

**వికారాబాద్-నవభూమి:-** బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కానుకగా ఇచ్చిన చేవెళ్ల ప్రజల అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో 10 లక్షల ఎంపీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన, బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబర్ “వడ్ల నందు” మండల అధ్యక్షులు రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

## కుత్బుల్లాపూర్ మధ్య తరగతి, చిన్నతరగతి పత్రికల సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు

## సంపూర్ణ మద్దతు తెలిపిన విలేకరుల బృందం



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8:( నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ చిన్న, మధ్య తరగతి పత్రికల విలేకరుల సమావేశం సూరారంలోని వీఐపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో. పలు సమస్యలపై చర్చించిన జర్నలిస్టులు చిన్న, మధ్యతరగతి పత్రికల విలేకరుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జర్నలిస్టు మిత్రులు హడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ప్రతినిధులుగా మాదగారి సుగ్రీవుడు, దప్పు రామస్వామి, గుడుగుల నర్సింగ్ రావు, డా. ఎల్లంపల్లి నర్సింలు, జుట్టు సాయి, కృష్ణ పంతులు, పి. గణేష్, గోపాల్ రెడ్డి, బాన్స్వాడ వెంకటేష్, వాసాల బాలరాజ్, ఆకుల రమేష్, రాజమణి, మంజుల రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వారిని తోటి జర్నలిస్టులు శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న, మధ్య తరగతి పత్రికల జర్నలిస్టుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. వీరికి స్థానిక కేబుల్ టీవీ అసోసియేషన్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు.

# జీడిమెట్ల డిపోలో బిసి ఉద్యోగుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేక్



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 8 :(నవభూమి ప్రతినిధి)** శ్రీ కేపీ వివేకానంద్ చేతుల మీదుగా టీజీఎస్ఆర్టీసీ జీడిమెట్ల బస్ డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సరక్యాలెండర్‌నుఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీసీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని, ఉద్యోగుల శ్రేయస్సు కోసం తన సహకారం ఎల్లవేళలా అందిస్తానని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్టేట్ సెక్రటరీ మల్లయ్య ఎం డి మదర్, చీఫ్ అడ్వైసర్, చెన్నయ్య గారు,రమ్య శ్రీ గారు,ఎం రాజు గారు, డిపో సెక్రటరీ ముద్దం మహేష్ యాదవ్,డిపో ప్రెసిడెంట్ కోలా రాజు గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్ మరియు జాయింట్ సెక్రటరీ ఉమా దేవి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయి

## మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి

**మోమిన్‌పేట్ (నవభూమి)-** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని మర్పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం హిజ్రా చిట్టెంపల్లి సయ్యద్ అలీపూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టికెట్ టోర్నమెంట్ క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం కలుగుతుందని అన్నారు ఆటలు ఆడటం లో ఆరోగ్యం బాగుంటుందని ఆయన సూచించారు పిల్లల నైపుణ్యాలను ఆటల వలన బయటపడతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుభాష్ సురేందర్ సీనియర్ నాయకులు వేమారెడ్డి బాబు గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీని కైవసం చేసుకున్న కమలం

■ మోడీ అభివృద్ధిని చూసి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు

■ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరిగిన ఢిల్లీ ఎన్నికలలో బిజెపి విజయ డంకా మోగించింది , మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ, 1993 వరకు అధికారాన్ని పొందింది .27 సంవత్సరాల తర్వాత విజయాన్ని,, సాధించింది కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కమలమే. ఢిల్లీలో 45 స్థానాల్లో బిజెపి ,ఆమ్ ఆద్మీ 22 స్థానాలకే పరిమితం ఉచిత సంక్షేమ ఫలాలను స్వీకరించకుండా బిజెపిని గెలిపించడం హస్తిన ప్రజల అదృష్టం ఆస్తినలో పొల్యూషన్ యమునా నది కలుషితం, ట్రాఫిక్ సమస్యలు వాటర్ డ్రైనేజీ సమస్యలు క్రైమ్ రేట్ ఎక్కువ అయింది వీటి నుండి విముక్తి పొందుతారు బిజెపి గవర్నమెంట్ లో అక్కడి పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారు బిజెపి ఇస్తున్న పథకాలను పొందగలుగుతారు ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీని ఆకర్షిస్తున్నారు దానిలో భాగంగానే ఢిల్లీ ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని కోరుకున్నారు అని తెలియజేశారు

# తెలంగాణలో కాషాయ జెండా ఎగరేస్తాం

■ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్

■ శేరిలింగంపల్లిలో బీజేపీ సంబురాలు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 8:** ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయఢంకా మోగించడంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మియాపూర్ బస్ డిపో వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం సాయంత్రం నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో హస్తినలో కాషాయ జెండా ఎగరవేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. 27 సంవత్సరాల తరువాత ఢిల్లీలో అధికారంలోకి రావడంతో భారతీయ జనతా పార్టీలో నూతనోత్సాహం నింపిదన్నారు. ఎప్పటికైనా అవినీతి మీద నీతి విజయం సాధిస్తుందని, స్కాంలు చేసే పార్టీలకు ప్రజలు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఇక తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయటమే లక్ష్యమని, తెలంగాణలో ఏ ఎన్నిక జరిగినా భారతీయ జనతా పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ విజయోత్సవ వేడుకల్లో టెలికం అడ్వైజరీ బోర్డు కమిటీ సభ్యుడు పోరెడ్డి బుచ్చిరెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ కె.రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు కలివేముల మనోహర్, బోయిని మహేష్ యాదవ్, మారం వెంకట్, కైతాపురం జితేందర్, రమణయ్య, శ్రీధర్, ఆకుల మహేష్, శ్రీను, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# దిల్లీలో బిజెపి విజయం సాధించడంతో గండిమైసమ్మలో బిజెపి విజయోత్సహాలు

**కుత్బుల్లాపూర్ - ఫ్రీబవరి8. ( నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ రతీయ జనతా పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిధిగా ఢిల్లీలో బీజేపీ విజయడంకా మోగించిన సందర్బంగా గండిమైసమ్మ చౌరస్తాలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర%శీ% లో ఎలక్షన్ పెట్టిన మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఛత్తిస్గడ్ రాజస్థాన్ హర్యానా ఈరోజు ఢిల్లీ ఇలా ప్రతి రాష్ట్రం లో మోడీ పాలనకు పట్టం కడుతున్నారు అంటే ప్రధాని చేపడుతున్న అనేక సంక్షేమ పతకాలు, దేశ భద్రత, మొన్న పెట్టిన జన రంజకమైన బడ్జెట్ మధ్యతరగతి పది లక్షల లోపు ఇన్కమ్ టాక్స్ మాఫీ చేసిన సందర్బంగా ముందుగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యాంరావ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లేష్ యాదవ్,బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ,శ్రీశైలం యాదవ్,సీనియర్ నాయకులు ఎస్ సత్యనారాయణ రెడ్డి,సత్తిరెడ్డి, ఆకుల మల్లేష్,పిట్ల లక్ష్మణ్,మేడోజు రమేష్ చారి, యువమోర్చ కన్వినర్ ఆకుల విజయ్,ఎస్టీ మోర్చా నాయకులు ఎం వెంకటేష్ నాయక్, సోషల్ మీడియా కన్వినర్ భానుప్రసాద్ గౌడ్, యశ్వంత్ రెడ్డి, అనిల్, జీ మోహన్ రెడ్డి



పాల్గొన్నారు డిల్లీ బీజేపీ విజయోత్సవ బౌరంపేట్ సంబరాలలో మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ మంగమ్మ,జీఎస్ ఆర్ నర్సింహా చారి,డి సీతారాంరెడ్డి,ఎస్ సత్తిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి,కొమ్ము ప్రశాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండించిన ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 8: (నవభూమి ప్రతినిధి)** ద్వేషపూరిత వ్యాఖ్యలు బిసి సమాజానికి చెడుచేసే అవకాశం ఉంది వరంగల్ బిసి యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న ఒక కులమును లక్ష్యం చేసుకొని అసభ్యకర, ద్వేషపూరితమైన వ్యాఖ్యలు సమాజానికి మంచిది కాదని ఆ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని, అందరిని కలుపుకొని బిసి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకవెళ్ళాలని కోరారు. పెద్దల సభలో ఉండి, చాలా హుందాగా వ్యవహరించవలసిన వ్యక్తి ఇలా మాట్లాడటం దారుణం మరియు బాధాకరం అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు బిసి సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని అన్నారు. బిసి వర్గాల ప్రజలను విద్యా, ఉద్యోగ, వ్యాపార మరియు రాజకీయ రంగాల్లో జాగృత పరిచి వారిలో చైతన్యం నింపి బిసి వర్గాలకు మంచి జరిగేలా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని బిసి మేధావులను, బిసి నాయకులను, బిసి విద్యార్థులను కోరారు

## ప్రజా సంఘాల మహాధర్నాను జయ ప్రదం చేయాలి

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 8: (నవభూమి ప్రతినిధి)** కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ హైదరాబాదులో మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ప్రగతి నగర్ సుందరయ్య భవన్లో పోస్టర్ను విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు బి వెంకటరామయ్య, మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాల పెంపుదల గాని ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు గాని ఈ బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు లేవన్నారు. పైగా యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోర్సును అమలు జరపాలని సరళీకృత విధానాల అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించారన్నారు. పని గంటలు 8 గంటల నుండి12 గంటలు చేయాలని కార్పొరేట్స్ పదేపదే మాట్లాడుతున్నారన్నారు. 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలు బడ్జెట్లో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పీ చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. భారతీయ భీమా రంగంలో 100 శాతం ఎఫ్ డి ఐ ప్రకటించి విదేశీ కార్పొరేట్ల చేతుల్లోకి భీమారంగాన్ని పెట్టేందుకు సిద్ధమైందన్నారు. 16 శాతం జనాభా ఉన్న ఎస్సీలకు కేవలం ఐదు శాతం 15% గా ఉన్న మైనార్టీల సంక్షేమానికి కేవలం 0.05 మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు. బీసీ సంక్షేమం ఊసే లేదన్నారు. తెలంగాణ పట్ల రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గత 11 ఏండ్లుగా కేంద్ర బిజెపి ప్రభుత్వ వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు .విభజన హామీలు నెరవేర్చలేదన్నారు. విద్యుత్తు ఇతర కీలక రంగాలను ప్రైవేటుపరం చేసే సంస్కరణలను పాటించే రాష్ట్రాలకు కేంద్రం నుండి అదనంగా నిధులు ఇస్తామని బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు అన్నారు. విద్యుత్తు సింగరేణి ఆర్టీసీ వంటి అనేక రంగాలను అమ్మకానికి పెట్టారన్నారు. రేవంత్ సర్కార్ బాధ్యత మాటేమిటి? రాష్ట్రం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై అఖిలపక్షాన్ని పిలిచి చర్చించవచ్చు అన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నం చేయవచ్చు అన్నారు. రాష్ట్రంలో అందర్నీ కలుపుకుపోయే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రభుత్వ హామీలకు అనుగుణంగా ఆరు గ్యారెంటీ ల అమలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు తగిన విధంగా కేటాయింపులు చేపట్టాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక డిమాండ్ చేస్తుంది అన్నారు. సోమవారం 10వ తేదీ ఇందిరాపార్కు వద్ద జరిగే ప్రజాసంఘాల ధర్నాలో కార్మికులు మహిళలు యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం చంద్రశేఖర్, ఎన్ బాల పీరు, జీ వెంకట్రాజ్యం పాల్గొన్నారు.



# గత పదేళ్ళలో గులాబీ పార్టీ వారు ఏ ఒక్క హామీని కూడా పూర్తి చేయలేదు

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పి. నాగిరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యాఖ్యలపై ఖండన
- కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం
- బండి రమేష్ నాయకత్వంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బల పడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు
- భజన చేసే బానిస ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అర్హత లేదు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 08, (నవభూమి ప్రతినిధి) :** . గడచిన పది సంవత్సర పాలనలో గులాబీ పార్టీ వారు ఏ ఒక్క హామీని కూడా పూర్తి చేయలేకపోయారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పి నాగిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు ఒక తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, అవి నెరవేర్చకుండా అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందన్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వారి పార్టీ కార్యకర్తలకు, వారికి ముడుపులు చెల్లించిన వారికి మాత్రమే అందేవి అని. గుర్తుచేస్తూ ఏద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం అంతా పూర్తిగా అభివృద్ధి చెందాలని, ప్రజల జీవితాలు సుఖ సంతోషాలతో ఉండాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే...బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాదు నగరాన్ని గల్లా పెట్టె గా మార్చుకొని, మిగిలిన తెలంగాణ జిల్లాలని గాలికి వదిలేసిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం రాగానే ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డ యువతరానికి, 10 సంవత్సరాల కాలాన్ని వృధా చేసి నోటిఫికేషన్లు లేకుండా చేసిన కెసిఆర్ ని ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. గులాబీల పాలనలో పథకాలు దండి, లబ్ధిదారులు ఎక్కడండి అనే చందాన మీ పాలన సాగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా, పథకాలు లబ్ధిదారులకు కాకుండా చేసి ప్రభుత్వ పథకాలను విస్తరించకుండా లక్షల కుటుంబాలను మోసం చేసిందని విమర్శించారు. అటువంటి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పనిచేసినందుకు సిగ్గుపడాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపైనే దుష్ప్రచారం చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. కెసిఆర్ నిరుద్యోగ భృతి డబుల్ బెడ్ రూములు పథకాల పేరిట ప్రజలను మోసం చేసి రెండుసార్లు అధికారాన్ని చేపట్టారన్నారు. నేడు రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నో పథకాలను అమలు చేస్తూ, ఆ పథకాలను ఎక్కువమంది లబ్ధిదారులకు విస్తీరించాలనే ఉద్దేశంతో అర్హులైన వారందరినీ గుర్తిస్తుందని అన్నారు. వారికి రేషన్ కార్డులు ఇస్తూ, పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి వీలును కల్పిస్తూ ఒక క్రమ పద్ధతిలో పాలన చేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ కూడా కొనసాగిస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం చక్రాలు కింద పడి నలిగిన మీ పార్టీ నాయకుడు కెసిఆర్ ని అడుగు..రేవంత్ రెడ్డి ప్రజా పాలన ఎలా ఉందో చెబుతారన్నారు. నదులకు నడక నేర్పించే నాయకుడు ఫామ్ హౌస్ లో పాటలు పాడుతుంటే, భజన చేసే బానిస ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి ప్రశ్నించే అర్హత లేదు అని అన్నారు. బండి రమేష్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బల పడటాన్ని చూసి జీర్ణించుకోలేక మాధవరం కృష్ణారావు అర్థ రహితమైన వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. దీనికి ప్రజలే రానున్న కాలంలో సమాధానం చెప్తారని హెచ్చరించారు.

# ఢిల్లీ ప్రజా కోర్టులో దోషిగా కేజ్రీవాల్‌కు ప్రజలు తీర్పునిచ్చారు

- బీజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 08, (నవభూమి ప్రతినిధి) :** ఢిల్లీ ప్రజా కోర్టులో దోషిగా కేజ్రీవాల్ కు తీర్పునిచ్చారని బీజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో గెలిచినా సందర్భంగా బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో లిక్కర్ స్కామ్ లో నిర్దోషినని బిజెపి కక్షపూరితంగా జైల్లో పెట్టారని ప్రచారం చేశారన్నారు. ఢిల్లీ ప్రజలు ఎన్నికల్లో గెలిపించి నిర్దోషిగా పెడతారు అని ప్రచారం చేశారన్నారు. తప్పు చేసిన వారు ప్రజల నుండి తప్పించుకోలేరని, ఢిల్లీ ఎన్నికలే దీనికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మూడోసారి డక్కౌట్ అయ్యి చరిత్రను తిరగ రాసుకుందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వన్ని ప్రజలు విశ్వసించటం లేదని మరోసారి రుజువయ్యిందన్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ గా ప్రజలు ఆలోచన చేస్తున్నారన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ప్రజలు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. దేశం బాగుండాలి అంటే బిజెపి ఉండాలి అని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మోడీ అభివృద్ధికి ప్రజలు పట్టం



కడుతున్నారన్నారు. త్వరలో పూర్తిస్థాయి కాషాయ భారత్ గా అవతరించబోతుందన్నారు.

# ఢిల్లీలో బిజెపి గెలుపుతో మోమిన్‌పేటలో బిజెపి నాయకుల విజయోత్సవ సంబరాలు

**మోమిన్ పేట ఫిబ్రవరి 8 నవభూమి ప్రతినిధి-** 27 ఏళ్ళ సుదీర్ఘకాలం తర్వాత ఢిల్లీ పీఠంపై మరోసారి బిజెపి జెండా ఎగురవేయడంతో మోమిన్ పేట మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆశి రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు.ఢిల్లీ స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని గల్లి నుంచి ఢిల్లీ దాకా బిజెపి విజయ డంఖా మోగిస్తామన్నారు



నవభూమి



# భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ట్రస్మా కృషి అభినందనీయం : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 8:(నవభూమి ప్రతినిధి)** ట్రస్మా ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విజయవంతంగా ముగిసింది. ఈ వేడుకల్లో 70 ప్రైవేట్ పాఠశాలల నుండి సుమారు 4,000 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.క్రీడా పోటీల్లో కబడ్డీ (గుర్ల్స్, బాలురు), ఖోఖో (గుర్ల్స్, బాలురు), 100 మీటర్ల, 200 మీటర్ల, 400 మీటర్ల పరుగుపందెం, రిలే రేస్, హై జంప్, షాట్ పుట్ వంటి విభాగాలతో పాటు వ్యాసరచన, ఎలక్యూషన్, డ్రాయింగ్ వంటి సృజనాత్మక పోటీలు కూడా నిర్వహించారు. ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేకానంద గారు విజేతలకు బహుమతులు అందజేస్తూ, విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కే. శ్రీనివాస చారీ , ప్రధాన కార్యదర్శులు జి. తిరుపతి రెడ్డి , కే. నర్సి రెడ్డి కోశాధికారి కే. శ్రీకాంత్ , ఇతర మండలాధికారులు, సభ్యులు, పాఠశాలల కరెస్పాండెంట్లు హాజరై విద్యార్థులను అభినందించారు

















# ఢిల్లీలో అధికారం సాధించిన సందర్భంగా సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు




**చేగుంట ఫిబ్రవరి 9 నవభూమి–** ఢిల్లీలో ఘన విజయం సాధించిన సందర్భంగా సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని సాధించిన సందర్భంగా బిజెపి నాయకులు పటాకులు కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వెళ్ళవచ్చారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉన్న అన్ని రోజులు అన్ని రాష్ట్రాల్లో ఘనవిజయం సాధిస్తూ ముందుకు తీసుకుపోతున్నామని నరేంద్ర మోడీని నమ్మి ప్రజలు వారికి పట్టం కడుతున్నారని బిజెపి అంటే నరేంద్ర మోడీ నరేంద్ర మోడీ అంటే బిజెపి అని దిశగా ఢిల్లీ లో ఉన్న ప్రజలు భారీగా సీట్లు వచ్చి అధికారాన్ని తీసుకువచ్చిన ప్రజలకు అభినందనలు తెలుపుతున్న చేగుంట బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చింతల భూపాల్ గోవింద్ సాయిబాబా కరణం గణేష్ రఘువీర్రావు రాజేష్ నాగరాజ్ ఎమ్ ఆర్ రమేష్ కుమ్మరి నర్సింలు నరసింహా గౌడ్ బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొని మిఠాయిలు పంచుకున్నారు

# 33 శాతం మహిళ రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం కేటాయించాలి !



**జన్నారం, నవభూమి :-** 2023 చివరలో హడావిడిగా పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడం జరిగినది. ఆ బిల్లులో బీసీ కులాల వారికి మహిళలకు సబ్ కోటాగా 50 శాతం రిజర్వేషన్ అమలు చేయటానికి ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో బిల్లును సవరణ చేసి ఆమోదింప చేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి పేరం అలేఖ్య న్యాయవాది డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేకుండా కాంగ్రెస్ పార్టీ 55 సంవత్సరాలు పరిపాలన చేసింది బిజెపి పార్టీని 40 సంవత్సరాల క్రితం ఏర్పరచినప్పటికీ 17 సంవత్సరాలుగా పరిపాలన చేస్తున్నది వాజ్పేయి గారు ఆరు సంవత్సరాలు నరేంద్ర మోడీ 11 సంవత్సరాలుగా పరిపాలన చేస్తున్నారు. బీసీలను అన్ని రంగాలలోను అణచివేయడమే జరుగుతున్నది. గత ఏడాది బడ్జెట్లో దేశంలోని 80 కోట్ల మంది బీ సీ జనాభాకు కేవలం 3000 కోట్లు కేటాయించారు ఈసారి మొన్న జరిగిన బడ్జెట్ సమావేశాల్లో మరో 500 కోట్లు తగ్గించి కేవలం 2500 కోట్లు మాత్రమే బిసి సంక్షేమానికి కేటాయించారు పెరగవలసిన బడ్జెట్ను తగ్గిస్తూ వస్తున్నారు ఈ 2500 కోట్ల బడ్జెట్ ద్వారా 80 కోట్ల మందికి ఏడాది పొడవునా నెలకు ?30 రూపాయలు కేటాయించినట్లుగా ఉన్నది రోజుకు 15 పైసలు కేటాయించినట్లుగా ఉన్నది. ఇది పూర్తిగా దేశంలోని బీసీ కులాల వారి పట్ల వివక్ష కనపడుతున్నది అని అలేఖ్య ఆరోపించారు. ఇప్పటికైనా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లకై ఈ పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని మహిళా బిల్లులో 33% గా ఉన్న దాంట్లో 50 శాతం బీసీ మహిళలకు సబ్కోటగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా బడ్జెట్ పార్లమెంటు సమావేశాల సందర్భంగా అలేఖ్య కోరినారు ఈ కార్యక్రమంలో బీసి కులాల ఉద్యమ పోరాట సంఘం సీనియర్ నాయకురాలు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి, శ్రీమతి తరిగొప్పుల లక్ష్మీ మహేందర్, శ్రీమతి తోటపల్లి బాలమణి, శ్రీమతి మూల రేణుక భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర విద్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన




**మహబూబాబాద్, ఫిబ్రవరి 8,నవభూమి:** తెలంగాణ రాష్ట్ర విద్య పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విద్య బడ్జెట్ పెంచాలని పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించబడింది. ఈ సందర్భంగా, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కవిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అన్ని రంగాలను, ముఖ్యంగా విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తామని, విద్యకు బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించిందని , రాహుల్ గాంధీ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని జోడో యాత్ర సందర్భంగా ప్రకటించారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వాల విధానాలను అనుసరిస్తూ, విద్యా రంగానికి బడ్జెట్లో కేవలం 7 శాతం నిధులు మాత్రమే కేటాయించిందని, గత ప్రభుత్వ అప్పుల కారణంగా ఆర్థిక లోటు ఏర్పడిందని, అందుకే విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయించామన్నారు. అయితే, భవిష్యత్తులో నిధులు పెంచగలమని ప్రకటిస్తూ, ఎంత శాతం పెంచుతామని చెప్పలేదని, వారు తమ మేనిఫెస్టోలో 15% వరకు పెంచుతామని చెప్పినప్పటికీ, ఇప్పుడు ఆ వాగ్దానాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆమె అన్నారు. ప్రస్తుతం వార్షిక బడ్జెట్ ఫిబ్రవరి నెలలో ప్రవేశపెట్టబడబోతున్న నేపథ్యంలో, ప్రభుత్వాన్ని విద్య కోసం బడ్జెట్ పెంచాలని పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్. భాస్కర్, పీడిఎస్యూ జిల్లా అధ్యక్షులు ఎం. నాగరాజు, బి. రాజు, జిల్లా కార్యదర్శి తొండం జనార్ధన్, ఎస్ విష్ణువర్ధన్, బి. రాజు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల ప్రధాన కార్యదర్శి గణపురం బిక్షపతి, బయ్యారం మండల బాధ్యులు ఎం భావ్ సింగ్, సీరోల్ మండల బాధ్యులు ఎ బాబూరావు, ఎస్ విద్యాసాగర్, గంగారం మండల బాధ్యులు వీరస్వామి, జి కార్తీక్, జి శ్రీనివాస్, పి రమేష్, రజీయుద్దీన్, జబర్ లాల్, జి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు

# లేబర్ కోడ్స్ రూల్స్‌కు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలి

## టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి

**ఇల్లెందు టౌన్ ఫిబ్రవరి 8 నవభూమి ప్రతినిధి:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) ఇల్లందు ఏరియా కమిటీ అనుబంధ సంఘాల కమిటీల సమావేశం ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16న టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ కొత్తగూడెం ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని, ఈ మహాసభ విజయవంతం కోసం ఇల్లెందులో అనుబంధ సంఘాల సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన జీఓలను సవరణ చేయాల్సి ఉండగా సవరణ చేయకుండా కార్మికుల జీతాలు పెరగకుండా చేయడం దుర్మార్గమని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చి పార్లమెంట్లో రూల్స్ రూపొందిస్తా ఉన్నారని, దీనిని అడ్డుకోవాలని పార్లమెంటు సభ్యులను కోరారు.